Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 287
పేజీలు : 3
శుక్రవారం 15.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ముందుకు సాగుతున్న
Digital, tmedia.net.in
Editor : Nagamalli Murali Krishna
★ సామాజికం... ప్రజల పక్షంగా... ★
కేంద్ర ప్రభుత్వ ఐటీ ఎథిక్స్ కోడ్‌కు అనుగుణంగా నడుస్తున్న
T MEDIA
E-PAPER
మీడియా ఎడిషన్ | సామాజికం... ప్రజల పక్షంగా... | ప్రజా స్వరం - మా ధ్యేయం
ఈ పేపర్‌కు జిల్లా వారీగా ఫ్రాంచైజీలు ఇవ్వబడుతున్నాయి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
కాల్ చేయండి:
8919710365
సంప్రదింపు :
సంచిక : 255
సంపుటి : 8
పేజీలు : 3
SCAN TO VISIT
GSTIN 36FDKPS1308P1ZX
Analytics ID UA-194163459-1
Domain ID DC7812B9B3101414BB98847D724E4B83A-IN
నిజాయితీగా...
నమ్మకంతో...
సమాజం కోసం...
ప్రజల పక్షంగా...
Following IT Ethics Code of Government of India | www.tmedia.net.in | /tmediadigital

# ఓటమే విజయానికి పునాదిరాయి





- టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ హైస్కూలు సత్తా
- విద్యార్థులను సత్కరించిన ధమ్తరి కలెక్టర్

**టీ మీడియా, మే 14,ధమ్తరి :** "ఓటమే విజయానికి పునాదిరాయి" అని ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తరి జిల్లా లోహర్సి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూలు నిరూపించింది. 2025లో వచ్చిన 10 తరగతి ఫలితాలు ఆ పాఠశాలకు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఆనాడు టెన్త్ క్లాస్‌లోని 40 మంది విద్యార్థుల్లో 35 మంది ఫెయిల్ అయ్యారు. 23 శాతం ఫలితాల్ల రావడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను తీవ్రంగా ఆలోచింపజేసింది. వారంతా దాన్నొక అవమానంగా భావించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో పాఠశాలకు కొత్త ప్రిన్సిపాల్‌గా వచ్చిన ఎమ్.ఎమ్. దాస్ పాత వైఫల్యాలకు ఎవరినీ నిందించకుండా, భవిష్యత్తు ఫలితాలను మార్చడమే లక్ష్యంగా పనిచేశారు. తీవ్ర నైరాశ్యంలో ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో మనం సాధించగలం అనే నమ్మకాన్ని నూరి పోశారు. కట్ చేస్తే, 2026లో టెన్త్ పరీక్షలు రాసిన 35 మంది విద్యార్థులూ పాసయ్యారు. వీరిలో 12 మందికి ఫస్ట్ డివిజన్, 18 మందికి సెకండ్ డివిజన్, 8 మందికి థర్డ్ డివిజన్ మార్కులు వచ్చాయి. ఈ 100 శాతం రిజల్ట్ వెనుక దాగిన కసరత్తు, శ్రమ వివరాలు తెలియాలంటే కథనాన్ని కడదాకా చూడాల్సిందే.

### అదే స్కూల్ మారిన రిజల్ట్

అదే ప్రభుత్వ స్కూలు, ఉపాధ్యాయులు వాళ్లే, విద్యార్థులు వాళ్లే, తల్లిదండ్రులు వాళ్లే కానీ రిజల్ట్ మాత్రం మారిపోయింది. 2025 టెన్త్ పరీక్షల్లో 23 శాతం ఫలితాలే రాగా, 2026లో ఏకంగా 100 శాతం ఫలితాలు వచ్చాయి. లోహర్సి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూలు రిజల్ట్ ఏడాదిలోనే ఇంతగా మారిందంటే అందుకు ప్రధాన కారకుడు కొత్త ప్రిన్సిపాల్ ఎమ్.ఎమ్. దాస్. టెన్త్ ఫలితాల పరంగా పతనావస్థలో ఉన్న ఈ పాఠశాలను విజయతీరాలకు చేర్చడానికి ఆయన ఒక దిక్సూచిలా పనిచేశారు. 2025 టెన్త్ ఫలితాలు విడుదలైన తర్వాతే, లోహర్సి హైస్కూలు నూతన ప్రిన్సిపాల్‌గా ఎమ్.ఎమ్. దాస్ నియమితులు అయ్యారు. పాత వైఫల్యాలకు ఆయన ఉపాధ్యాయులను నిందించలేదు. కేవలం భవిష్యత్తు ఫలితాలను మార్చడంపైనే ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా తీవ్ర నైరాశ్యంలో ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో మనం సాధించగలమనే నమ్మకాన్ని నూరిపోశారు.

### 100 శాతం ఫలితాలకు కారణాలివీ

ప్రిన్సిపాల్‌గా ఎమ్.ఎమ్. దాస్ చొరవ చూపి పదోతరగతి విద్యార్థులకు సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయించారు. విద్యార్థుల ప్రగతిని ప్రతీ వారం సమీక్షించారు. సాధారణ స్కూల్ పనిదినాలు సరిపోవని గుర్తించి, విద్యార్థులకు ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎమ్.ఎమ్. దాస్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కనీసం పరీక్షల సమయంలో పిల్లలకు ఇంట్లో చదువుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. ఇక ఇదే సమయంలో చదువులో వెనుకబడిన ప్రతీ టెన్త్ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారి భయాన్ని పోగొట్టారు.

### ఆనందానికి అవధులు లేవు

విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సాగించిన ఈ కసరత్తు ఫలించింది. 2026 ఏప్రిల్ 29న విడుదలైన టెన్త్ ఫలితాలను చూసి లోహర్సి గ్రామ ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎందుకంటే ఈ ఏడాది రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో మొత్తం ఉత్తీర్ణత 77.15 శాతమే. కానీ అనూహ్యంగా లోహర్సి హైస్కూలు 100 శాతం రిజల్ట్ సాధించింది. ఆ స్కూలు టెన్త్‌లో 23 శాతం రిజల్ట్ నుంచి 100 శాతం రిజల్ట్ దాకా సాగించిన స్ఫూర్తిదాయక ప్రస్థానంపై ఇప్పుడు యావత్ రాష్ట్రంలో, దేశంలో చర్చ జరుగుతోంది.

విద్యార్థులను సత్కరించిన ధమ్తరి కలెక్టర్ ఈ విజయాన్ని పురస్కరించుకొని లోహర్సి హైస్కూలు ప్రాంగణంలో టెన్త్ విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ధమ్తరి జిల్లా కలెక్టర్ అవినాశ్ మిశ్రా హాజరయ్యారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ పతకాలు, పెన్నులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విద్యార్థుల ముఖాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అభయ్ జైస్వాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లోహర్సి పాఠశాల ఫలితాలు స్ఫూర్తిదాయకం : కలెక్టర్

స్కూల్ విద్యార్థులు సాధించిన ఈ విజయం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అవినాశ్ మిశ్రా

# కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

- 11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్



**టి మీడియా, మే 14, చెన్నై :** కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. ఉద్దండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. ఢిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాస్‌మున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు.2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు." అని కేరళ ఇంఛార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మిగతా 3లో..

# మోదీ పొదుపు మంత్రం

- వాహన కాన్వాయ్‌ను తగ్గించుకోనున్న
- సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** చమురు పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక ముందడుగు వేసినట్లు తెలుస్తోంది. ఆయన తన కాన్వాయ్‌లోని వాహనాలను అవసరాన్ని బట్టి తగ్గించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగా ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. అయితే ప్రస్తుతం 9 వాహనాలతో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కొనసాగుతుంది. చమురు పొదుపు వేళ అది 4 నుంచి 5 వాహనాల వరకు కుదిస్తారని అధికార వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

### ఆదర్శంగా మోదీ ఆలోచన

చమురు వినియోగం సాధ్యమైనంత తగ్గించాలని, వర్క్ ఫ్రం హోం బెటర్ ఆప్షన్ అని ఇటీవల హైదరాబాద్?లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మోదీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంధనాన్ని పొదుపు చేసే ప్రయత్నంలో భాగంగా స్వయంగా దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. తన అధికారిక (ప్రధానమంత్రి) కాన్వాయ్?లోని వాహనాల సంఖ్యను దాదాపు సగానికి తగ్గించారు. అదే విధంగా బంగారం కొనుగోళ్లు, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆసక్తికరంగా ప్రసంగించారు.

### చర్యలు పాటిస్తున్న మంత్రులు

దీంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వాహన కాన్వాయ్? తగ్గింపు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. తమ కాన్వాయ్‌లలో ఉపయోగించే వాహనాల సంఖ్యను తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడూ కాన్వాయ్‌లలోని వాహనాలను సగం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలూ సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించి చమురు పొదుపు అంశాన్ని చూడాలని సూచించారు.

### మార్గదర్శకాలు జారీ చేసిన మహారాష్ట్ర

ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్?లోని వాహనాలను తగ్గించుకున్నారు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది. ఉన్నతాధికారులతో సహా ప్రజాప్రతినిధులు చమురు పొదుపు చర్యలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేసింది.

# వాహన శ్రేణి కుదింపు

- అన్ని తగ్గింపు స్థాయిల్లోనూ అమలు

**టి మీడియా, మే 14, అమరావతి బ్యూరో :** ఇరాన్? అమెరికా మధ్య యుద్ధ పరిణామాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.ప్రత్యేక్షంగానో పరోక్షంగానో భారత దేశం పైన కూడా తీవ్ర ఒత్తిడి పడుతుంది. అయితే పెట్రోల్ డీజిల్ వినియోగాన్ని తగ్గించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనను ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? స్వీకరించారు. పొదుపు చర్యలను తామే స్వయంగా ఆచరించి చూపాలని వారు నిర్ణయించుకున్నారు. తత్ఫలితంగా, తమతమ కాన్వాయ్‌లలోని వాహనాల సంఖ్యను తగ్గించుకోవాలని వారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మోదీ మంత్రాన్ని పాటిస్తున్న ముఖ్యమంత్రి, ఉప వ ు ు ఖ ్య వ ు ం ( తి పశ్చిమ ఆసియాలో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో దేశ పౌరులు పొదుపు చర్యలను పాటించాలని సూచించిన ప్రధానమంత్రి మోదీ తానే స్వయంగా ఆ చర్యలను ఆచరిస్తున్నారు. ఇదే స్ఫూర్తిని రాష్ట్రంలోనూ కొనసాగించాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సంకల్పించారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా ప ర్య ట న ల సమయంలో తన కాన్వాయ్‌లో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



తక్కువ సంఖ్యలో వా హ నా ల ను వినియోగించేలా చర్యలు మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా సాధ్యమైనంత తక్కువ సంఖ్యలో వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ 50 శాతం వాహనాల తగ్గింపు నిబంధనను అన్ని స్థాయిలలోనూ కచ్చితంగా అమలు చేయాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆలోచనాత్మకంగా వ్యవహరించాలని, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? కూడా తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించుకోవాలని తన భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పర్యటనల సమయంలో తన వాహన శ్రేణి పరిమాణాన్ని సగానికి తగ్గించుకోవాలని ఆయన కూడా నిర్ణయించుకున్నారు.కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాలు : ' 'జెడ్ ప్లస్ ' కేటగిరీ భద్రత కలిగిన ఎన్ ఎస్ జి రక్షణలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్‌లో సాధారణంగా 12 రకాల వాహనాలు ఉంటాయి. వీటిలో అడ్వాన్స్ పైలట్, పైలట్, ఎన్ ఎస్ జి -1, జామ్మర్,వి ఐ పి వాహనం, ఎన్ ఎస్ జి -2, ఎస్కార్ట్-1, ఎస్కార్ట్-2, వి ఐ పి స్పేర్, సి ఎం ఓ వాహనం, అంబులెన్స్, టెయిల్-ఎండ్ వాహనం, అగ్నిమాపక వాహనం వంటివి ఉన్నాయి. నిబంధనల ప్రకారం, ఎన్ ఎస్ జి రక్షణలో ఉన్న వ్యక్తులకు తొమ్మిది వాహనాలతో కూడిన 'బాక్స్ కాన్వాయ్' తప్పనిసరి. అయితే, ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో, కాన్వాయ్ పరిమాణాన్ని ఏ విధంగా తగ్గించాలన్న దానిపై భద్రతా సిబ్బంది ప్రస్తుతం సమాలోచనలు జరుపుతున్నారు.

# నీడ దొరకదు - దాహం తీరదు

- హైదరాబాద్‌లో కనిపించని
- చలివేంద్రాలు, చలువ పందిళ్లు



**టి మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** వేసవి రాకతో సూర్యుడు మండుటెండలతో తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు వడగాలుల మధ్య నలిగిపోతూ ప్రజలు ప్రతిరోజూ బాధపడుతున్నారు. బయటకు వెళ్లటానికి కూడా భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం ఈ వేడిని తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే, పట్టణవాసుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వేడి నుంచి ఉపశమనం కలిగించడానికి కొన్ని నగరాల్లో చలి వేంద్రాలు, చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. కానీ హైదరాబాద్‌లో అటువంటి సౌకర్యాలు కనబడటం లేదని ప్రజలు వాపోతున్నారు.

### నగరవాసుల దుస్థితి

తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు కూడళ్లలోని ట్రాఫిక్ షెల్టర్లలో, బస్ స్టాపుల వద్ద తమకు దొరికిన చోటల్లా ఆశ్రయం పొందుతున్నారు. కనీస తాగు నీటి సౌకర్యాలు కూడా పూర్తిగా లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లు ప్రజలను మండుటెండలకు పూర్తిగా వదిలేశాయి. పాదచారులు కూడా ఎండలో నరకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. బస్సుల్లోని ప్రయాణికులు ఒళ్లంతా చెమటతో తడిసిపోతున్నారు. దాహం తీర్చుకోవటానికి ఎక్కడా నీళ్లు అందుబాటులో లేకపోవడంతో చాలా మంది అలసట, డీ హైడ్రేషన్ వల్ల కుప్పకూలిపోతున్నారు.

### వాహనాల వేడితో ఉక్కిరిబిక్కిరి

పట్టణాల్లో రేకుల షెడ్లలో, ఇరుకైన ఇళ్లలో నివసించే వారు వేసవి ఎండలకు ఉడికిపోతున్నారు. ఉపశమనం కోసం దగ్గర్లోని పార్కుకు వెళ్లినప్పుడు అధికారులు వాటికి గేట్లకు తాళాలు వేసి ఉంచుతున్నారు. రోడ్డు కూడళ్ల వద్ద ఎండ కారణంగా భారీ వాహనాల నుంచి వెలువడే తీవ్రమైన వేడితో వాహనదారులు నరకం చూస్తున్నారు.

### నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షించి, పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులది. కానీ వారు జనాభా లెక్కలు, ఓటర్ల సర్వేల నెపంతో ప్రజారోగ్య సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏటా ప్రజలకు నీటి సరఫరా కేంద్రాలకు సరఫరా చేసే జల మండలి కూడా ఆ కార్యాచరణ ప్రణాళికపై దృష్టి సారించటం లేదు. దీంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

### ఎటువంటి చర్చ జరగలేదు

వడదెబ్బ సమస్యపై ఇప్పటివరకు ఏ మున్సిపల్? కార్పొరేషన్?లోనూ చర్చ జరగలేదు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఇటీవల జీహెచ్?ఎంసీ, సీఎంసీ, ఎంఎం?సీ అధికారులకు కొన్ని నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. స్వచ్ఛంద సంస్థలు (ఎన్?జీఓలు) ఏర్పాటు చేసిన నీటి కేంద్రాల వద్దే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని చెప్పింది. ఉచితంగా ఓఆర్?ఎస్? ద్రావణాన్ని అందించాలని తెలిపింది. ఎండ తీవ్రత వల్ల స్పృహ కోల్పోయిన వ్యక్తులకు ప్రథమ చికిత్స అందించాలని, బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడానికి వెంటనే '108' అత్యవసర అంబులెన్స్‌కు కాల్? చేయాలని ఆదేశాలను జారీ చేసింది.

### విఫలమైన కార్పొరేషన్లు

అయితే నగరవ్యాప్తంగా ప్రజల కోసం ఏర్పాటు చేసిన నీటి కేంద్రాలు అరకొరగానే ఉన్నాయి. మున్సిపల్ కార్పొరేషన్లు ప్రభుత్వ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమయ్యాయి. వాటర్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనేక చలివేంద్రాలు ఈ సంవత్సరం నీటి సరఫరా లేకపోవడం వల్ల పలుచోట్ల మూతపడటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.

### విస్మరించిన ప్రాంతాల జాబితా

గతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలను గుర్తించే జాబితాను జీహెచ్?ఎంసీ అధికారులు వాతావరణ శాఖ నుంచి సేకరించే వారు. ఈ ప్రాంతాలను "హీట్ ఐలాండ్స్" (ఉష్ణ ద్వీపాలు) అని పిలుస్తారు. గతంలో ఆ ప్రాంత ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ వడదెబ్బ నుంచి రక్షించడానికి ముందస్తు చర్యలు తీసుకునేది. కానీ ప్రస్తుత పరిస్థితి దానికి పూర్తి విరుద్ధంగా ఉంది.

# బస్సులో మహిళపై సామూహిక అత్యాచారం



**టి మీడియా, మే 14, ఢిల్లీ బ్యూరో :** దేశ రాజధాని ఢిల్లీలో నిర్భయ తరహా ఘోరం వెలుగుచూసింది. రాణిబాగ్ ప్రాంతంలో కదులుతున్న ప్రైవేట్ బస్సులో మహిళపై డ్రైవర్, కండక్టర్ సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. మే 12న జరిగిన ఈ ఘటన జరగ్గా బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదు తీసుకున్న వెంటనే బాధితురాలిని పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆమెకు కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నట్లు సమాచారం. బస్సును జప్తు చేసి వేలిముద్రలు, ఇతర సాక్ష్యాలను సేకరించడానికి ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దించారు. ఢిల్లీలో నిర్భయ తరహా ఘటన పునరావృతమైందని సీఎం రేఖాగుప్తా ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. బీజేపీ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత లేకుండాపోయిందని మండిపడింది.

# గుడ్లగూబ రూ.2 లక్షలు

- అలెగ్జాండర్ చిలుక ఎంతైనా ఓకే
- కాసులు కురిపిస్తున్న మూఢనమ్మకాలు



**టి మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** ఇంట్లో సిరి సంపదలు నిండాలని, అరిష్టాలు తొలిగిపోవాలని కొందరు మూఢ నమ్మకాలను బాగా నమ్ముతుంటారు. గుడ్ల గూబతో దిష్టి తీస్తే అరిష్టం పోతుందని, రక్త పింజర ఇంట్లో ఉంటే డబ్బుల వర్షం కురుస్తుందనే అపోహ కొందరిలో ఉంది. ఈ మూఢ నమ్మకాలను సొమ్ము చేసుకోవాలనే లక్ష్యంతో కొందరు వేటగాళ్లు అడవుల్లో తిరుగుతున్నారు. అయితే ఇందులో కొందరు సరదా కోసం షికారు చేస్తుంటే, కొన్ని ముఠాలు ఏకంగా డబ్బుల కోసం వేటనే ఒక వృత్తిగా ఎంచుకుంటున్నాయి.

**ఆరుగురు వేటగాళ్లను పట్టుకున్న పోలీసులు**

గతేడాది జింకలను చంపి చర్మం, కొమ్ములు, మాంసాన్ని విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల జడ్చర్ల, షాద్?నగర్ వంటి ప్రాంతాల్లో జింకలు, కుందేళ్లను వేటాడుతున్న ఆరుగురు వేటగాళ్ల ముఠాను గోల్కొండ టాస్క్?ఫోర్స్? పోలీసులు అరెస్ట్? చేశారు. హైదరాబాద్?లో వన్యప్రాణుల గురించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక ముఠాలకు సహకరిస్తున్న దళారులపై నిఘా పెట్టారు.

**ప్రతి దానికి రేటు కట్టి విక్రయించడానికి రెడీ**

నల్లమల అడవుల్లోని ఎత్తైన ప్రదేశాల్లో కనిపించే బార్న్? ఔల్? అంటే తెల్ల గుడ్లగూబలకు హైదరాబాద్? నగరంలో విపరీతమైన డిమాండ్? ఉంది. ఆ ఒక్క గుడ్ల గూబ ధర రూ.1 నుంచి రూ.2 లక్షల వరకు ఉంది. అలెగ్జాండర్ చిలుక ((అలెగ్జాంౖడిన్ పారాకీట్)లను ఇంట్లో పెంచుకోవడానికి కొందరు ఎంత ధరైనా వెనకడుగు వేయట్లేదు. నాటు వైద్యంలో ఈ బార్న్? ఔల్? రక్తం వాడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తెలిసింది. నగరంలో కాకుల నుంచి తాబేళ్ల వరకు ప్రతి దానికీ ఓ రేటు కట్టి విక్రయించేందుకు దుకాణాలు చాలా వెలిశాయి. అంతేకాకుండా ఇళ్లల్లో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత జాబితాలోని జంతువులను పెంచుతున్నట్లు సమాచారం.

**స్మగ్లర్లకు అవకాశంగా మారింది**

హైదరాబాద్ వంటి నగరాల్లో జరుగుతున్న వన్యప్రాణుల క్రయవిక్రయాలపై అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వదిలేయడంతో స్మగ్లర్ల ఇష్టారాజ్యం నడుస్తోంది. కర్నూలు, శ్రీశైలం, మహబూబ్?నగర్, ఆదిలాబాద్?, జహీరాబాద్ వంటి అటవీ ప్రాంతాల్లో హాయిగా తిరిగే కవుజు పిట్టలు, కుందేళ్లు, నెమళ్లు, చిలుకలు, పావురాలు, గుడ్లగూబలను వేటాడుతున్నారు. యూట్యూబ్?లో వీడియోలు చూసి వేట ఉత్తర్?ప్రదేశ్, బిహార్? నుంచి తుపాకులు, ఎయిర్? గన్స్? వంటివి అక్రమంగా తెప్పిస్తున్నారు. కొందరైతే పాత నేరగాళ్లు, రౌడీ షీటర్లు, పక్షుల విక్రేతలు, దళారులు ముఠాగా తయారవుతున్నారు. పక్షులు, వన్య ప్రాణులను వేటాడే పద్ధతులను యూట్యూబ్?లో చూసి నేర్చుకుంటున్నట్లు ఒక పోలీసు అధికారి పేర్కొన్నారు. సున్నితమైన ప్రాంతాలు అయినందు వల్ల తనిఖీలు చేపట్టేందుకు పోలీసులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇది స్మగ్లర్లకు మంచి అవకాశంగా మారింది. వరుసగా వెలుగులోకి వస్తున్న ఘటనలతో హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో ముఠాల నివాసాలు, గోదాముల్లో పోలీసు, అటవీ శాఖ యంత్రాంగం సంయుక్తంగా సోదాలు చేపట్టేందుకు సన్నద్ధమైనట్టు సమాచారం.

# అఫిడవిట్ కాదు.. డిక్లరేషన్ చాలు



**టి మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** ఇంటర్మీడియట్ అడ్మిషన్ల విషయంలో తెలంగాణ ఇంటర్ బోర్డు రోజుకో మెలిక పెడుతున్నది. మొ త్తంగా బోర్డు అనుసరిస్తున్న తీరు గందరగోళానికి దారి తీస్తున్నది. ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను అధికారులు ఈ నెల 11న విడుదల చేసిన విష యం తెలిసిందే. ఈసారి ఇంటర్ బోర్డు కొత్త నిబంధనను పొందుపరిచింది. అడ్మిషన్ పొందాలంటే విద్యార్థి, తల్లిదండ్రులు తప్పనిసరిగా యాంటీ డ్రగ్ అఫిడవిట్ సమర్పించాలని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. తల్లిదండ్రులు, అధ్యాపక సంఘాలు అఫిడవిట్ సమర్పించాలన్న నిబంధనను తీవ్రంగా వ్యతిరేకించారు. అఫిడవిట్ కోసం తిరగాలా అంటూ ప్రశ్నించారు. ఇదే విషయంపై మీడియాలోనూ వార్తలొచ్చాయి. స్పందించిన ఇంటర్‌బోర్డు అఫిడవిట్ అవసరం లేదని, డిక్లరేషన్ సరిపోతుందని స్పష్టం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం డిక్లరేషన్ ఫామ్‌ను ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌లో అం దుబాటులో ఉంచామని, డిక్లరేషన్‌ను పూరించి స మర్పిస్తే సరిపోతుందని పేర్కొన్నది. ప్రిన్సిపల్స్ దీన్ని తప్పనిసరిగా పాటించాలని, అడ్మిషన్ సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆదేశాలిచ్చిం ది. అఫిడవిట్ అవసరం లేదనడాన్ని అధ్యాపక సం ఘాల నేతలు శ్రీనివాస్, సురేష్ స్వాగతించారు.

## ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

-అధ్యక్షుడు జక్కుల వెంకటయ్య



**టీ మీడియా ,మే 14 ,పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని వై శాఖాపూర్ గ్రామంలో లో వరి కొనుగోలు కేంద్రాన్నిపరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం వచ్చి నెలరోజులకు రోజులకు పైగా అవుతున్నది కొనుగోలు కేంద్రం లో లావు (దొడ్డు రకం) సన్న రకం వడ్లు ఎండబెట్టి కుప్పలు పోసుకున్నారుకొనుగోలు నత్త నడకన జరుగుతున్నది కొనుగోలు ఆలస్యం జరిగితే అకాల వర్షాలు పడితే ఎండిన ధాన్యం తడిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నది. కొనుగోలు ఆలస్యం జరుగుతున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే రాష్ట్రంలో ఈ రకంగా ఆందోళన చెంది రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులు చనిపోతున్నారు వనపర్తి జిల్లా వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలలో తక్షణం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి డిమాండ్ చేస్తున్నది కార్యక్రమంలో శాగాపూర్ రైతులు అలివేల నరసమ్మ, నాగన్న కురువ రవి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జంగిల్ కటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, మే 14, పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపాలిటీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి వేడుకల్లో భాగంగా పెద్ద ఎత్తున పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమం రెండో వార్డు, పెబ్బేరు మున్సిపాలిటీమున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించే 'జంగిల్ కటింగ్'హాజరైన తూడి మేఘారెడ్డి , వనపర్తి ఎమ్మెల్యే శివసేనారెడ్డి , రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ఆదర్శ్ సురభి , జిల్లా కలెక్టర్సుమిత్ర ఎల్లారెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతర ప్రముఖులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. దోమలు వ్యాప్తి చెందకుండా రోడ్లు ఎప్పుడూ శు భ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా ఆర్ఫుదిన్, వార్డు అధికారులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## "అభివృద్ధి నిరంజనుడిది, ఆర్భాటాలు మేఘారెడ్డివి"

- బీఆర్ఎస్ విమర్శలు



**టీ మీడియా, మే 14, వనపర్తి:** వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ప్రస్తుత మంత్రి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో నిధులు సాధించి పూర్తి చేసిన పనులను ఇప్పుడు మంత్రి, ఎమ్మెల్యే ఆర్భాటంగా ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. గురువారం ప్రారంభించిన డిజిటల్ జిల్లా గ్రంథాలయం నిరంజన్ రెడ్డి సాధించినదే అని గుర్తుచేశారు. కొత్త ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఒక్క కొత్త అభివృద్ధి పథకం తీసుకురాలేదని, పత్రికా ప్రకటనల్లో మాత్రం వేల కోట్ల అంకెల గారడీ చేస్తున్నారని విమర్శించారు. 90% పూర్తయిన రోడ్ల విస్తరణలో మిగిలిన 10% పనులు కూడా పూర్తి చేయలేకపోయారని, కోట్లతో నిర్మించిన మార్కెట్ సముదాయాన్ని లక్ష్యసాధనకు వినియోగించుకోలేకపోయారని అన్నారు. గ్యారంటీలు, 11 డిక్లరేషన్లు, 420 హామీలు గాలికి వదిలేశారని, అరకొర ఇందిరమ్మ ఇళ్లు తప్ప కొత్త సంక్షేమ పథకం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు పడిగాపులు కాస్తున్నా పట్టించుకోకుండా హంగామా చేస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి సాధించిన పథకాలకు ప్రారంభోత్సవాలు మాని, కొత్త పథకాలు తెచ్చి చూపాలని వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు.


## ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**టీ మీడియా, మే 14, పెబ్బేరు :** పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామంలోని కుమ్మరి మన్నెమ్మ,గొల్ల శారదమ్మా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ నెంబర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాంగ్రెస్ నాయకులు నరసింహా నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ తెరాస నాయుకులు పరుశరాముడు మండగిరి రాముడు నందీశ్వర్ వార్డు నెంబర్లు అప్పరాల మన్యం కుమ్మరి ఆధ్వని వెంకటేష్ సూర్య రిపోర్టర్ పరశురాముడు రాధాకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది లబ్ధిదారులు ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది

## బండి భగీరథ్ కనిపిస్తే చెప్పండి..

-కరీంనగర్‌లో వాల్‌పోస్టర్ల కలకలం




**టి మీడియా, మే 14, కరీంనగర్ :** కరీంనగర్‌లో వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేంద్ర హోం శాఖ సహాయ మత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ కనబడటంలేదని కరీంనగర్ వ్యాప్తంగా పోస్టర్లు వెలసిపోవడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోక్స్ కేసులో విచారణ ఎదుర్కోవాల్సిన బండి భగీరథ్ కనిపించడం లేదని ఎవరికైనా కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో భారీగా పోస్టర్లు వెలిశాయి. కరీంనగర్ బస్టాండ్, తెలంగాణ చౌక్ , పార్కు వద్ద ఎస్ఆర్ఆర్ కాలేజ్ గేట్ ముందు ఇతర ప్రాంతాల్లో భగీరథ్ కనబడుట లేదని వెలిసిన పోస్టర్లు నగరంలో సంచలనం సృష్టిస్తోంది. ఓ ఇద్దరు కలిసిన ఇదే విషయంపై చర్చించుకోవడం గమనార్హం.

## వడ్లు కొనుగోలు వేగంగా కొనసాగించాలి

-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో:** వనపర్తి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై గురువారం సాయంత్రం తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలోని ఏ మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఎంతెంత వడ్లు తూకం చేసి మిల్లులకు పంపించడానికి సిద్ధంగా ఉన్నాయి, ఈ రోజు ఎంత వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చాయి, తూకం చేసి బస్తాల్లో నింపిన వడ్లు ఎన్ని క్వింటాళ్లు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గురువారం మొత్తం 382 కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు చేసి 6569 మెట్రిక్ టన్నుల వడ్లు తూకం చేయడం జరిగిందని సివిల్ సప్లై అధికారి వివరణ ఇచ్చారు. ఇప్పటి వరకు 69,428 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం పూర్తి అయిందని, అదేవిధంగా ఈ రోజు 195 లారీల్లోని వడ్లు ఆయా మిల్లుల వద్ద అన్‌లోడింగ్ చేసినట్లు లెక్కలు చూపించారు. స్పందించిన కలెక్టర్ పెద్దమందడి, కొత్తకోట, మదనపూర్, పానగల్ ఐకేపీ సెంటర్లలో తూకం చేసి బస్తాల్లో నింపిన ధాన్యం నిల్వలు అధికంగా ఉన్నాయని, అదేవిధంగా పీఏసీఎస్‌కు సంబంధించి కొత్తకోట, ఆత్మకూరు, ఘనపూర్, పెద్దమందడి, వనపర్తి, గోపాల్పేట మండలాల్లో నిల్వలు అధికంగా ఉన్నందున రేపు ఈ మండలాల్లో అత్యధికంగా కార్లు పంపించాల్సిందిగా డీఎం సివిల్ సప్లై, ట్రాన్స్‌పోర్ట్ అధికారులను ఆదేశించారు. హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ప్రతిరోజు సమీక్ష ఉంటుందని, వడ్లు కొనుగోలులో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, పీడీ ఆర్డీవో ఉమాదేవి, కోఆపరేటివ్ అధికారి బీ. రాణి, ట్రాన్స్‌పోర్ట్ అధికారి మానస, డీఎం సివిల్ సప్లై ఆంజనేయులు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ప్రయాణం రోజుకో ఛార్జీ

- ఆర్టీసీ టికెట్ ధరల్లో గందరగోళం



**టి మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్? నగరంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల వల్ల ప్రయాణికులలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బస్సు ఛార్జీలలో స్థిరంగా ఉండడం లేదు. దీంతో ఒకరోజు ఒకలా, మరో రోజు మరో ఛార్జీలు వసూలు చోయడం ద్వారా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

గచ్చిబౌలి నుంచి ఆర్సీపురం వెళ్తున్న ఒక వ్యక్తికి గందరగోళ పరిస్థితి ఎదురైంది. ముందురోజు టికెట్ ధర రూ.45 ఉండగా, మరుసటి రోజు రూ.50 వసూలు చేశారు. దీంతో ఆ వ్యక్తి అయోమయానికి గురయ్యాడు. మరో వ్యక్తి సికింద్రాబాద్ నుంచి మల్కాజ్?గిరి వెళ్తున్నాడు. ముందురోజు రూ. 25 తీసుకున్నారు. తర్వాత రోజు రూ.35 తీసుకున్నారు. ఒక ఫేర్? స్టేజీ నుంచి మరో ఫేర్ స్టేజీ మధ్యలో ఉండే రిక్వెస్ట్? స్టాప్?లకు అంతే ఛార్జీలుంటున్నాయి. కొందరు కండక్టర్లు స్టేజీలు మార్చి టికెట్?లు ఎక్కువ ధరకు ఇస్తున్నారంటూ కూడా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రయాణం చాలా దూరంగా ఉంటే ఛార్జీలకు సంబంధం లేకుండా టికెట్?లు తీసుకోవాల్సి వస్తుందని ఆరోపణలు ఉన్నాయి.

### మెట్రోలో టికెట్ ధరలు ఇలా

రాయదుర్గం మెట్రో స్టేషన్? నుంచి హైదర్?గూడ 14 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మెట్రో ఎక్స్?ప్రెస్?కు రూ. 40 ఛార్జీ వసూలు చేస్తారు. మైండ్?స్పేస్? నుంచి మెహిదీపట్నం దూరం 10 కి.మీ. ఉంది. ఇక్కడ కూడా టికెట్ ధర రూ.40. గ్రేటర్ హైదరాబాద్? పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో గత సంవత్సరం అక్టోబరు మొదటి వారంలో టికెట్ ధరను పెంచారు. మొదటి మూడు స్టేజీలకు రూ.5, నాలుగో స్టేజీ నుంచి చివరిదాకా రూ.10 పెంచినట్టు ఆర్టీసీ ప్రకటించింది. పెంచిన ఛార్జీలతో సిటీ ఆర్డినరీ, ఈ - సిటీ ఆర్డినరీ (ఎలక్ట్రిక్?) బస్సుల్లో ఛార్జీలు సుమారుగా సమానంగానే ఉన్నాయి. మెట్రో ఎక్స్?ప్రెస్, ఈ - మెట్రో ఎక్స్?ప్రెస్?, మెట్రో డీలక్స్?, ఈ- మెట్రో ఏసీ బస్సుల్లో ఛార్జీల్లో కొంచెం తేడాలున్నాయని ఆర్టీసీ తెలిపింది.

### ఎలక్ట్రిక్? మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్? రేట్లు

ఎలక్ట్రిక్? మెట్రో ఏసీ సర్వీసుల్లో టికెట్? రేట్లను మార్చిలో తగ్గించారు. ఈ టికెట్ తగ్గింపు ధరలు మే నెల వరకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ లాంటి నగరంలో ప్రస్తుతం 275 మెట్రో డీలక్స్? బస్సులు 255 ట్రిప్పులు, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు 731 ట్రిప్పులు తిరుగుతాయి. వీటిలో 60 శాతానికి పైగా ఆక్యుపెన్సీ లేదు. ఇప్పుడున్న ధరలను సవరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. మెట్రో డీలక్స్? బస్సులో గతంలో నాలుగు కిలోమీటర్ల ప్రయాణానికి రూ.30 టికెట్ ఉండేది. దాన్ని రూ.25కు తగ్గించారు. ఇంక ఈ - మెట్రో ఏసీ సర్వీసులో రూ.35 ఉంటే దాన్ని ఇపుడు రూ.25 తగ్గించారు.

### డిజిటల్ పే చేసేటపుడు సమస్యలు

గ్రేటర్ హైదరాబాద్?లో ఆర్టీసీ బస్సుల్లో ఇంటెలిజెంట్? టికెటింగ్? మెషీన్లు (ఐ-టిమ్?) ప్రవేశపెట్టి సంవత్సరం అవుతుంది. అయినప్పటికీ టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఆర్టీసీ బస్సులో టికెట్ కోసం యూపీఐ చేసేటపుడు దాదాపుగా 30 నుంచి 40 సెకన్లు టైం పడుతోంది. దీంతో ప్రయాణికులకు ఐ - టిమ్? ప్రక్రియ చాలా ఇబ్బంది పెడుతుంది. అందువల్ల బస్సులో టికెట్? తీసుకోవడం కోసం ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తోంది. ఈ సమస్యలతో డిజిటల్ పే చేసే వారి సంఖ్య ఇంకా ఆశించిన స్థాయిలో పెరగట్లేదు. ఇంకొన్ని సమస్యలు ఎలా ఉన్నాయంటే నగరంలో చాలా ప్రాంతాల్లో సిగ్నల్ సరిగా లేవు, మిషన్? ఇబ్బంది పెట్టడం వల్ల విషయంలో ఎప్పటికప్పుడు చాలా సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది.

## తుఫాను బీభత్సం

--- గాలిలో ఎగిరిపోయిన వ్యక్తి



**టీ మీడియా, మే 14,లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాలను భారీ తుఫాను,కుండపోత వర్షాలు అతలాకుతలం చేయడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలి, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనల్లో కనీసం 89 మంది మరణించినట్లు సహాయక కమిషనర్ కార్యాలయం తెలిపింది. బుధవారం నాడు అకాల వర్షాలు, ఉరుములు, మెరుపుల కారణంగా సంభవించిన ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరిగణనలోకి తీసుకుని, బాధితులైన కుటుంబాలకు 24 గంటల్లోగా సహాయక చర్యలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. యూపీలోని బరేలీ నన్హే మియాన్ అనే వ్యక్తి ఒక వివాహ వేదిక వద్ద నిలబడి రేకుల షెడ్డును పట్టుకుని ఉండగా, బలమైన గాలులకు ఆ రేకుల షెడ్డుతో పాటు గాలిలో ఎగిరి, దూరంగా పొలాల్లో పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం అతను ఆస్పత్రికలో చికిత్స పొందుతున్నాడు. గాలులకు వ్యక్తి గాలిలో ఎగిరిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గురువారం నాడు ఞ వేదికగా చేసిన ఒక పోస్ట్‌లో "మే 13న సంభవించిన తుఫానులు, వర్షాలు, వడగళ్ల వాన, పిడుగులతో కూడిన ప్రతికూల వాతావరణం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 89 మరణాలు, 53 మందికి గాయాలు, 114 పశువుల మరణాలు, 87 ఇళ్లకు నష్టం వాటిల్లినట్లు నివేదికలు అందాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పరిగణనలోకి తీసుకున్నారు." అని సహాయక కమిషనర్ కార్యాలయం ఇలా పేర్కొంది.

## శుభాకాంక్షలు తెలిపిన రజక సంఘం



**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్లో బిసి భవన్ లో పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవం దాసరి రాజు అజయ్ కుమార్ వాషర్ మ్యాన్ ( రజక ) కోఆపరేషన్ కార్పొరేట్ లిమిటెడ్ వాషర్మన్ చైర్మన్ గా పదవి బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి వనపర్తి జిల్లా రజక సంఘం నాయకులు గురువారం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.

## అంగన్వాడీ స్కూలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, మే 14, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరాపల్లి గ్రామంలో మోడల్ అంగన్వాడీ పాఠశాలను ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి ప్రారంభించారు. మండలంలోని పలు వార్డుల్లో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మరమ్మతులు చేపట్టి పునఃప్రారంభించడం జరిగింది. పెబ్బేరు మండలం రంగపురం గ్రామ పరిధిలో ఉన్న ఏబీడీ సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ స్కీం ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు సహకరించిన ఏబీడీ సంస్థ వారికి అభినందనలు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు మెలకువలతో విద్యను నేర్పించాలని సూచించారు. విద్యతోపాటు పిల్లల సంరక్షణ బాధ్యతను తల్లిదండ్రులు ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, డీడబ్ల్యూవో సంధ్యారాణి, సీడీపీఓ సన్వీరా తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**టీ మీడియా, మే 14,వరంగల్ :** పూర్వికుల ఆస్తిని తన పేరుపై మ్యూటేషన్ కోసం సంప్రదించిన బాధితుడి నుంచి లంచండిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న జి రాంబాబు బాధితుడి నుంచి రూ. 10 వేలు తీసుకుంటుండగా గురువారం వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని ఆర్ఐపై కేసు నమోదు చేసి వరంగల్ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 అనే నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వాట్సప్ నంబర్ 9440446106కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

- ఎంఈవో



**టీ మీడియా, మే 14, పెబ్బేరు:** పెబ్బేరు పట్టణంలోని చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో 'బడి బాట' కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దాసరి చిన్న రాములు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అత్యధిక మార్కులు వచ్చాయని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అందుకు తగ్గట్లు విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పిస్తోందని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థినులు



**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వసతి గృహాల్లో ఉంటూ చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేస్తోంది. ఈ ఏడాది వనపర్తి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థినులు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. వనపర్తి, కొత్తకోట బీసీ బాలికల కళాశాల వసతి గృహాల్లో ఉంటూ ఇంటర్మీడియట్ చదువుతున్న బీ. ప్రశాంతి, షారుఖా ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బీ. ప్రశాంతి 470 మార్కులకు గాను 455 మార్కులు సాధించగా, రెండో సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని షారుఖా 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. గురువారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషనర్ బాల మాయాదేవి చేతుల మీదుగా విద్యార్థినులకు రూ.10 వేల నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాయుద్దీన్, వనపర్తి బీసీ కళాశాల వసతి గృహ అధికారిణి కే. మాధవి, కొత్తకోట బీసీ కళాశాల వసతి గృహ అధికారిణి బీ. విజయ, విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దిల్లీ బ్లాస్ట్ కేసు- 7,500 పేజీలతో ఎన్ఐఏ ఛార్జిషీట్

- **10మంది నిందితులపై ఆరోపణలు**

**టి మీడియా, మే 14, ఢిల్లీ బ్యూరో :** దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు(మృతి) సహా 10 మందికి అల్‌ఖైదాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్?ఐఏ తేల్చింది. ఈ ఘటనలో జిహాదీ కుట్రకోణం ఉన్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలు లభ్యమైనట్లు పేర్కొంది. ఈ మేరకు పటియాలా హౌజ్‌లోని ఎన్?ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జిషీటు సమర్పించింది.




ఆరు రాష్ట్రాల్లో విస్తృత దర్యాప్తు

జమ్ముకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, దిల్లీ ప్రాంతాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఎన్ఐఏ తెలిపింది. 588మంది వాంగ్మూలాలు నమోదు చేసింది. 395కుపైగా పత్రాలు, 200కుపైగా సాక్ష్యాలు సేకరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ హై-ఇంటెన్సిటీ వాహన ఆధారిత ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (వీబీఐఈడీ) పేలుడుతో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. ప్రధాన నిందితుడు ఉమర్ ఉన్ నబీ (మృతి) సహా మొత్తం 10 మంది అల్-ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ (ఏక్యూఐఎస్) అనుబంధ సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్)తో సంబంధాలు కలిగి ఉన్నారు. ఏక్యూఐఎస్ మరియు దాని అనుబంధ సంస్థలను కేంద్ర హోంశాఖ 2018 జూన్‌లో ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు ఎన్ఐఏ గుర్తుచేసింది. ఈ కేసులో యూఏ(పీ)ఏ చట్టం-1967, భారతీయ న్యాయ సంహిత-2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1908, ఆర్మ్స్ యాక్ట్-1959, ప్రజా ఆస్తుల నష్టం నివారణ చట్టం-1984 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది.

ఆపరేషన్ హెవెన్లీ హింద్ కుట్

సాంకేతిక, ఫోరెన్సిక్ దర్యాప్తు ద్వారా భారీ జిహాదీ కుట్రను ఛేదించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. కొందరు వైద్య వృత్తిలో ఉన్న నిందితులు కూడా ఏక్యూఐఎస్/ఏజీయూహెచ్ సిద్ధాంతాలకు ప్రభావితమై ఈ దాడికి పాల్పడ్డారని తెలిపింది. 2022లో శ్రీనగర్‌లో జరిగిన రహస్య సమావేశంలో తుర్కియే మార్గంగా ఆఫ్గానిస్థాన్?కు వెళ్లే ప్రయత్నం విఫలమైన తర్వాత నిందితులు ఏజీయూహెచ్ ఇంటిరిమ్ పేరిట సంస్థను పునర్వ్యవస్థీకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన భారత ప్రభుత్వాన్ని కూల్చివేసి షరియా పాలనను అమలు చేయాలనే లక్ష్యంతో ఆపరేషన్ హెవెన్లీ హింద్ ప్రారంభించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

భారీగా పేలుడు పదార్థాల తయారీ

ఈ ఆపరేషన్‌లో భాగంగా కొత్త సభ్యులను చేర్చుకోవడం, జిహాదీ భావజాలాన్ని వ్యాప్తి చేయడం, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిల్వ చేయడం, మార్కెట్లో లభించే రసాయనాలతో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలను తయారు చేసినట్లు దర్యాప్తులో తేలింది. వివిధ రకాల ఐఈడీలను తయారు చేసి పరీక్షించినట్లు కూడా ఎన్ఐఏ వెల్లడించింది. పేలుడులో ఉపయోగించిన ట్రైఅసిటోన్ ట్రైపెరాక్సైడ్ (టీఏటీపీ) పేలుడు పదార్థాన్ని నిందితులే రహస్యంగా రసాయనాలు సమకూర్చుకుని తయారు చేసినట్లు తెలిపింది.

డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్‌తో గుర్తింపు

దిల్లీ పోలీసుల నుంచి కేసును స్వీకరించిన ఎన్ఐఏ, డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ ద్వారా మృతుడు నిందితుడు ఉమర్ ఉన్ నబీగా గుర్తించినట్లు తెలిపింది ఘటన స్థలంతో పాటు ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ, జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల నుంచి సేకరించిన ఆధారాలను ఫోరెన్సిక్ పరీక్షలు, వాయిస్ విశ్లేషణకు పంపించినట్లు వెల్లడించింది. నిందితులు అక్రమంగా ఏకే-47 రైఫిల్, క్రింకోవ్ రైఫిల్, దేశీయ తుపాకుల సహా సమకూర్చుకున్నట్లు దర్యాప్తులో తేలింది జమ్ముకశ్మీర్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థలను లక్ష్యంగా చేసుకునేందుకు రాకెట్, డ్రోన్‌లకు అమర్చే ఐఈడీలపై కూడా ప్రయోగాలు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది.

దేశవ్యాప్తంగా విస్తరణ యత్నాలు

ప్రత్యేక ఎంఎంఓ అనోడ్, ఎలక్ట్రిక్ సర్క్యూట్లు, స్విచ్‌లు వంటి ప్రయోగశాల పరికరాలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాల్లో కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా కార్యకలాపాలను విస్తరించాలని నిందితులు ప్రణాళికలు రూపొందించినప్పటికీ, ఈ ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించడం ద్వారా ఆ కుట్రను భగ్నం చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 11 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన ఎన్ఐఏ, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు కొనసాగుతోందని పేర్కొంది.

# కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

**సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు**



కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. "సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది" అని కేసీ వేణుగోపాల్ అన్నారు.

**అప్పుడే గవర్నర్‌ను ఎప్పుడు కలవాలనే విషయంపై నిర్ణయం**

మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళ రాజజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు. ఎ ఐ సి సి పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, అలాగే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్నీ సాయంత్రం 4 గంటలకల్లా తిరువనంతపురం చేరుకుంటారని తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం జరుగుతుందని జోసెఫ్ వెల్లడించారు. యు.డి.ఎఫ్ కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులతో చర్చించిన అనంతరం గవర్నర్‌ను ఎప్పుడు కలవాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**వరుసగా ఆరుసార్లు విజయం**

ఎర్నాకుళంకు చెందిన సతీశన్ 1964 మే 31న జన్మించారు. రాజకీయాల్లోకి రాకముందు పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లో కార్యకర్తగా పనిచేశారు. 1996లో జరిగిన తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆ తర్వాత 2001 నుంచి పరావూర్ నియోజకవర్గంలో వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. ఇటీవలి కాలంలో ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. పదేళ్ల కమ్యూనిస్టుల పాలనకు తెరదించుతూ, 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో యూడీఎఫ్ విజయం సాధించడంలో ఆయన వ్యూహాలు కీలకంగా పనిచేశాయి.

# కీచక ప్రిన్సిపల్‌కు హైకోర్టు షాక్

- **పోక్సో కోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు**

**టి మీడియా, మే 14, విజయవాడ :** ఆటిజంతో బాధపడుతున్న ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ప్రిన్సిపల్‌కు హైకోర్టులో భారీ షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుడికి విజయవాడ పోక్సో ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. కింది కోర్టు తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ఆ బెయిల్‌ను తక్షణమే రద్దు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ఈ దారుణ ఘటన, కోర్టు తీర్పునకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.



### అసలేం జరిగిందంటే

విజయవాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 62 ఏళ్ల కె. సాంబశివరావు ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నాడు. అదే పాఠశాలలో ఆటిజంతో బాధపడుతున్న ఓ ప్రత్యేక అవసరాల బాలిక చదువుకుంటోంది. ఆ బాలిక అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రిన్సిపల్ సాంబశివరావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో అధికారులు బీఎన్ఎస్, పోక్సో చట్టాల కింద కఠిన సెక్షన్లతో కేసు నమోదు చేశారు. అనంతరం ఈ ఏడాది మార్చి 12న ప్రిన్సిపల్ సాంబశివరావును పోలీసులు అరెస్ట్ చేశారు.

### కింది కోర్టు అత్యుత్సాహం!

అరెస్ట్ తర్వాత బెయిల్ కోసం నిందితుడు విజయవాడలోని పోక్సో ప్రత్యేక కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం మార్చి 18న అతడి మొదటి బెయిల్ పిటిషన్‌ను కొట్టేసింది. కానీ, వారం రోజులు కూడా గడవకముందే నిందితుడు మళ్లీ రెండో బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. కేసు పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు ఏమీ లేకపోయినా ఏప్రిల్ 8న ప్రత్యేక కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేయడం గమనార్హం.

హైకోర్టును ఆశ్రయించిన బాలిక అమ్మమ్మ


పోక్సో కోర్టు వేగంగా ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ బాధితురాలి అమ్మమ్మ హైకోర్టును ఆశ్రయించారు. ఆమె తరఫున న్యాయవాదులు వీవీ సతీష్, కె.ఐశ్వర్య చౌదరి తమ వాదనలను బలంగా వినిపించారు. అంతేకాకుండా, కేసును వెనక్కి తీసుకోవాలని బాలిక అమ్మమ్మను నిందితుడు బెదిరించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ బెదిరింపులపై స్థానికంగా మరో కేసు కూడా నమోదైందని వివరించారు.

### పోక్సో కోర్టు తీరుపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కింది కోర్టు తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "మొదటి పిటిషన్ కొట్టేసిన కొన్ని రోజులకే మళ్లీ బెయిల్ ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పులకు పూర్తిగా విరుద్ధం. పోక్సో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో నిశిత పరిశీలన ఎక్కడా కనిపించకపోవడం దురదృష్టకరం. లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకే పోక్సో చట్టాన్ని ప్రత్యేకంగా తీసుకొచ్చారు. ఇలాంటి కేసుల్లో న్యాయ విచారణ ప్రక్రియ చాలా సున్నితంగా ఉండాలి. ముఖ్యంగా ఆటిజం ఉన్న ప్రత్యేక అవసరాల చిన్నారుల కేసుల్లో కోర్టులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. నిందితుడు తనతో ఎలా ప్రవర్తించాడో బాధితురాలు స్వయంగా కోర్టుకు వివరించింది. అయినా కింది కోర్టు దానిని ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు" అని హైకోర్టు ఆక్షేపించింది.

### మూడు రోజుల్లో లొంగిపోవాలి!

నేర తీవ్రత, బాలిక పరిస్థితి, సాక్షులను బెదిరించడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, నిందితుడి బెయిల్‌ను తక్షణమే రద్దు చేసింది. తీర్పు ప్రతి అందిన మూడు రోజుల్లోగా సంబంధిత కోర్టులో కచ్చితంగా లొంగిపోవాలని కీచక ప్రిన్సిపల్‌ను ఆదేశించింది. ఒకవేళ లొంగిపోవడంలో విఫలమైతే, అతడిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. భవిష్యత్తులో కింది కోర్టులు ఇలాంటి పొరపాట్లు చేయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించింది. అందుకోసం ఈ వ్యవహారాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) దృష్టికి తీసుకెళ్లాలని రిజిస్ట్రార్ జ్యుడిషియల్‌ను న్యాయమూర్తి ఆదేశించారు.




## ప్రతి గింజ మద్దతు ధరతో
# కొనుగోలు చేస్తాం..

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**టీ మీడియా, మే 14,కూసుమంచి:** రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జీ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రేమ కోసం
# కన్నవారి ఇంటికే కన్నం..

**-ప్రియుడితో కలిసి తండ్రిని లూటీ చేసిన కూతురు!**


**టీ మీడియా, మే 14, మొరాదాబాద్ :** సంచలనం సృష్టించిన రూ. 1.3 కోట్ల భారీ దోపిడీ కేసును ఉత్తర ప్రదేశ్ పోలీసులు కేవలం మూడు రోజుల్లోనే ఛేదించారు. నాగఫణి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ హైప్రొఫైల్ క్రైమ్ వెనుక ఉన్న అసలు సూత్రధారి ఇత్తడి వ్యాపారి సొంత కుమార్తె అని తేలడంతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. తన ప్రియుడితో కలిసి ఆమె ఈ వికృత కుట్రకు తెరలేపినట్లు విచారణలో వెల్లడైంది. మే 11వ తేదీ రాత్రి, మొరాదాబాద్ జిల్లాలోని నాగఫణి పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ కాంపౌండ్‌లో నివసించే ప్రముఖ ఇత్తడి వ్యాపారి ఇమ్రాన్ ఇంట్లోకి సాయుధ దుండగులు చొరబడ్డారు. తుపాకులతో కుటుంబ సభ్యులను బెదిరించి, బందీలుగా మార్చారు. ఇంట్లోని బీరువాల్లో దాచిన భారీ నగదు, బంగారం, వెండి ఆభరణాలను దోచుకుని క్షణాల్లో పరారయ్యారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. శాంతిభద్రతలకు సవాల్‌గా మారిన ఈ కేసు తీవ్రతను గుర్తించిన ఎస్ఎస్పి సత్పాల్ అంతిల్, నిందితులను పట్టుకోవడానికి వెంటనే ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. పోలీస్ సూపరింటెండెంట్ నాగర్ కుమార్ రణ్‌విజయ్, కోత్వాలి సర్కిల్ ఆఫీసర్ సునీతా దహియా నేతృత్వంలోని బృందాలు ఘటనా స్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను జల్లెడ పట్టాయి. ఎలక్ట్రానిక్ నిఘా, రహస్య సమాచార నెట్‌వర్క్‌లను క్రియాశీలం చేశారు. సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ జరిపిన పోలీసులకు కీలక ఆధారాలు లభించాయి. వాటి ఆధారంగా నిందితులను గుర్తించి.. అర్షద్ వార్సి, కుల్దీప్, రవి కుమార్, నిక్కీలతో పాటు వ్యాపారవేత్త 21 ఏళ్ల కుమార్తె అరిబాను అరెస్టు చేశారు. నిందితులను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. వ్యాపారి కుమార్తె అరీబా, నిందితుడు అర్షద్ వార్సీ గత 8-9 సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అయితే ఇరు కుటుంబాలు వేర్వేరు సామాజిక వర్గాలకు చెందినవి కావడంతో వీరి పెళ్లికి పెద్దలు నిరాకరించారు. దీంతో కుటుంబంపై పగ పెంచుకున్న అరీబా, ప్రియుడితో కలిసి ఇంట్లోనే దోపిడీకి ప్లాన్ చేసింది. తన తండ్రి వ్యాపార లావాదేవీలు, ఇంట్లో ఉండే నగదు, కుటుంబ సభ్యుల కదలికలపై అరీబా నిరంతరం అర్షద్‌కు సమాచారం అందించేది. నెల రోజుల క్రితమే ఇంటి తాళాలను కూడా ప్రియుడికి ఇచ్చింది. ఘటన జరిగిన రాత్రి ఎవరికీ అనుమానం రాకుండా ప్రధాన ద్వారం తెరిచింది అరీబానే. ఆమె ఇచ్చిన సిగ్నల్‌తో అర్షద్ తన అనుచరులతో కలిసి ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల నుంచి పోలీసులు రూ. 4,72,400 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, నాలుగు అక్రమ పిస్టళ్లు, సజీవ తూటాలు, నేరానికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఈ కేసును రికార్డు సమయంలో ఛేదించిన నాగఫణి ఇన్‌స్పెక్టర్ రాకేష్ కుమార్ బృందాన్ని ఎస్ఎస్పీ సత్పాల్ అంతిల్ అభినందించారు. ఎంతటి పెద్ద నేరగాళ్లనైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.



# కరీంనగర్‌లో నగల దుకాణం దోపిడీ కేసు

**- ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు**

**టి మీడియా, మే 14, కరీంనగర్ :** కరీంనగర్‌లోని పీఎమ్?జే జువెల్లరీ దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సీపీ గౌస్ ఆలం వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 161 తులాల బంగారం (112 క్యారెట్ల వజ్రాభరణాలు) చోరీ చేశారని తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. బంగారం వ్యాపారితో పాటు నిందితులను అరెస్టు చేశామన్న సీపీ, దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు యత్నించినట్లు తెలిపారు. ఈ దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ అనే వ్యక్తిని ప్రధాన నిందితుడిగా గుర్తించామన్నారు. కరీంనగర్‌లో దోపిడీ చేయడానికి రెండు నెలల క్రితమే, 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారని తెలిపారు.



# టెక్నాలజీ పుణ్యం -భక్తులకు వరం

**- 8 గంటల్లోనే శ్రీవారి దర్శనం**

**టి మీడియా, మే 14, తిరుమల :** వేసవి సెలవులతో తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. అయినా కిలోమీటర్ల క్యూలైన్లు కనిపించడం లేదు. ఆధునిక సాంకేతికత, ఐసీసీసీ పర్యవేక్షణతో దర్శన వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. గతంలో 24 గంటలు పట్టే సర్వదర్శనం ఇప్పుడు 8 గంటల్లోనే పూర్తవుతోంది. వేసవి సెలవుల కారణంగా తిరుమల కొండ భక్తులతో కిక్కిరిసిపోతోంది. అయితే గతంలోలా కిలోమీటర్ల మేర క్యూలైన్లు మాత్రం కనిపించడం లేదు. దీనికి కారణం టీటీడీ అందిపుచ్చుకున్న 'ఆధునిక సాంకేతికత'. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) కేంద్రంగా సాగుతున్న పర్యవేక్షణతో శ్రీవారి దర్శన వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.



### 80 వేలమందికి 8 గంటల్లోనే దర్శనం

గతంలో 80 వేలమంది భక్తులు ఉన్నప్పుడు సర్వదర్శనానికి కనీసం 18-24 గంటల సమయం పట్టేది. ఇప్పుడు అదే సంఖ్యలో భక్తులున్నా 8 గంటల్లోనే దర్శనం పూర్తవుతోంది. ఈ నెల 2న 91,005 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారందరికీ 12 గంటల్లోనే దర్శనం కల్పించారు. దాదాపు 65% మంది భక్తులు క్యూలైన్లోకి ప్రవేశించిన 3-4 గంటల్లోనే దర్శనం పూర్తిచేసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### బహుళ ప్రయోజనాలు

దర్శనం త్వరగా పూర్తవడంతో భక్తులు వెంటనే గదులు ఖాళీ చేస్తున్నారు. దీంతో కొత్తగా వచ్చే భక్తులకు గదుల లభ్యత పెరిగింది. అన్నప్రసాదం, విద్యుత్, తాగునీరు వంటి వనరుల వినియోగంపై భారం గణనీయంగా తగ్గిందని టీటీడీ అధికారులు తెలిపారు. ఐసీసీసీ ద్వారా క్యూలైన్లు, రద్దీ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులను వేగంగా కదిలేలా చర్యలు తీసుకుంటున్నారు.

### నిరీక్షణ సమయం తగ్గింది

తిరుమల గిరులపై అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అద్భుతాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ఏర్పాటుతో సామాన్య భక్తుల దర్శన నిరీక్షణ సమయం ఏకంగా 63 శాతం మేర తగ్గినట్లు గతంలోనే అధికారులు తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రిస్తూ, రికార్డు స్థాయిలో హుండీ ఆదాయాన్ని టీటీడీ ఆర్జిస్తోంది.

